# 9

# యేసు: చారిత్రక పురుషుడు

ప్రభువైన యేసు యొక్క పాత నిబంధన ప్రవచనపు నెరవేర్పులను గూర్చి వివరాలు యిస్తున్న క్రొత్త నిబంధన రచనలు నమ్మదగినవేనా? మొదటి శతాబ్దంలో నజరేయుడగు యేసు అనే ఒక వడ్రంగి జీవించాడన్న విషయం ఈ శతాబ్దంలో నిలిచియున్న మనకు ఎలా తెలుసు? అద్భుతమైన ఆయన జీవిత గాథ కేవలం ఆశగల ఆలోచనయేనా? అలాటి వ్యక్తి వారితో కూడ సశరీరుడుగా ఉన్నాడని, ఆయన మహిమను వారు చూచారని ఆది క్రైస్తవులు స్థిరపరచారు. ఏదియెలాగున్నా, మానవ జాతియొక్క మహిమగల ఆదర్శాన్ని వారు కేవలం ఊహిస్తున్నారా?

యేసు జీవితాన్ని గూర్చి చెప్పబడిన నాల్గు సువార్త రచనలు, అవిశ్వాసులచే సూక్ష్మ దృష్టితో పరీక్ష చేయబడిన తరువాత, మన తరములో ఉనికియందున్న చరిత్ర డాక్యూమెంట్సుగా నమ్మదగినవని ప్రాతినిధ్య మివ్వబడ్డాయి.[1] మత్తయి, మార్కు, లూకా, యోహానులు కేవలం మిధ్యయైన యేసును వెంబడించేలా మోసగింపబడినవారే అన్న స్థితిని ఒకడు తీసికొన్నట్టయితే, క్రైస్తవేతరుల ప్రతిపాదనలను అతడు విన్నప్పుడు ఆ స్థితి విడిపోతుంది. ఆరంభ శతాబ్దాలనుండి క్రైస్తవేతరుల కొటేషన్లు ఎక్కువగా లభ్యం కావు, కాని ప్రభువైన యేసును గూర్చి చేసిన కొన్ని ప్రతిపాదనలు ఆయన నిజంగా జీవించాడనడానికి స్థిరమైన రుజువులై ఉన్నాయి (లేక స్థిరముగా నిజపరచునవై ఉన్నాయి).[2]

## ఫ్లేవియస్ జోసీఫస్

పాండిత్యంగల పరిసయ్యుడైన ఫ్లేవియస్ జోసీఫస్, సంఘం ఆరంభమైన ఏడు సంవత్సరాలకు జన్మించాడు. క్రొత్త నిబంధన రచన పూర్తి అయ్యేంతవరకు అతడు జీవించాడు. అతడు క్రైస్తవేతరుడే, అయినా ప్రభువైన యేసును గూర్చి దాదాపుగా భక్తి పూర్వకమైన గౌరవం అతనికుండేది:

> ఇప్పుడు, దాదాపు ఇదే కాలంలో, మనిషి అని ఆయన్ను పిలవడం న్యాయ సమ్మతమైతే, యేసు అనే ఒక జ్ఞానంగల మనిషి ఉన్నాడు; ఎందుకంటే ఆయన అద్భుత కార్యాలను చేసేవాడు, సత్యాన్ని సంతోషంతో అంగీకరించే మనుష్యులకు బోధకుడు. అనేకులైన యూదులను మరియు అనేకమంది అన్యజనులను ఆయన తన వైపునకు ఆకర్షించుకున్నాడు. ఆయన క్రీస్తయి ఉన్నాడు. మా మధ్య ప్రధానులైన వారి సలహామేరకు, పిలాతు ఆయనకు సిలువ శిక్ష విధించినప్పుడు, మొదటిలో ఆయనను ప్రేమించినవారు ఆయనను పూర్తిగా విసర్జించలేదు; ఎందుకంటే, ఆయన మూడవ దినమున వారికి తన్ను తాను సజీవునిగా కనుపరచుకున్నాడు; దైవికమైన వీటిని గూర్చిన్నీ మరి పదివేల యితర అద్భుతమైన విషయాలు ఆయన్ను గూర్చి ముందుగా చెప్పారు. మరియు ఆయనను బట్టి పేరు పెట్టబడిన క్రైస్తవులు అనే జాతి ఈ దినానికి అంతరించలేదు.[3]

మాటల ప్రయోగంలో అజాగ్రత్త, మర్యాదతో పాటు, ముందు చేయబడిన ప్రతిపాదనలో జోసీఫస్ తప్పక అభివర్ణించబడ్డాడు, ఎందుకంటే, సువార్త యొక్క వాస్తవాలను తాను నమ్మినట్టు యింప్రెషన్ను అతడు సూచించాడు.[4] ఏదియెలాగున్నా, తరువాత పుస్తకంలో అతని నిజ విశ్వాసము కన్పిస్తుంది, అది దిద్దుకున్నట్టుంది; అందులో "క్రీస్తు అని పిలువబడిన"ట్టు యేసు సూచింపబడ్డాడు.[5]

యేసు యొక్క దేవత్వాన్ని జోసీఫస్ నమ్మనట్లు బలమైన రుజువుంది, కాని మొదటి శతాబ్దంలో జీవించిన నజరేయుడైన యేసును నమ్మినట్లు బలమైన రుజువు ఉంది. క్రైస్తవులనే "జాతి"కి వెలుపటి వారి దృష్టిలో, జోసీఫస్ మాటలు యేసు కేవలం పురాణ గాథలోని పాత్రయైయున్నట్టు తలచే ప్రతివానికి విరోధంగా సాక్ష్యమిస్తాయి.

## ది టాల్ముడ్స్

మొదటి అయిదు శతాబ్దాలలో విస్తృతంగా చేయబడిన యూదుల రచనలను ది టాల్ముడ్స్ అని అంటారు (రెండు భాగాల్లో, ది మిష్నా మరియు ది గమేరా). అవి యేసును గూర్చి మాట్లాడతాయి. ఎదురు చూడదగినట్టుగానే, రిఫరెన్సులు అరుదుగాను, విరోధ భావంతోను ఉంటాయి; కాని నిజంకాని యేసు అనే భావనను, ఈ టాల్ముడ్స్ (టాల్ముడ్) నెట్టి వేస్తాయి లేక కాదంటాయి.[6] "ఏలీ కుమార్తెయైన మరియ కుమారుడు, నజరేయుడగు యేసు"[7] అని అవి పలుకుతాయి. ఆయన ఐగుప్తు యొక్క చిన్న ప్రయాణాన్ని అవి చెప్తుతాయి, ఆయన అద్భుత శక్తులను అవి గుర్తిస్తాయి. దేవుని నామము యొక్క సరియైన ఉచ్చరణను ఆయన దేవాలయంనుండి దొంగిలించినందుకు గాని, లేదా ఆయన ఐగుప్తు మంత్రాలను అభ్యాసం చేసినందుకు గాని ఆ అద్భుత శక్తులొచ్చాయని వారు ఆరోపిస్తారు. మత్తయి, తద్దయి, బౌని అని పిలువబడే ఒకడు, నీకొదేము అనే యేసు యొక్క అనుచరుల ప్రత్యేకమైన పేర్లు ప్రస్తావించబడ్డాయి. సిలువ వేయబడిన పస్కాను వదలిపెట్టలేదు గాని, సమస్తము దుష్ట ప్రేరేపణలతోను, యేసును గారడి వానిగాను, దుర్బోధకుడుగాను అవి అధికంగా చిత్రించాయి.[8]

"వ్రేలాడినవాడని," "కన్య పుత్రుడని"[9] పరిహాసాలతో (శ్లేషగా) అనేకార్థాలుగా మాట్లాడి, "మార్జిన్ యొక్క అక్రమం," లేదా "పలకలు వ్రాసిన పాపం" అని రబ్బీలు అపహసించే వారు.[10] ఒకవేళ కట్టుకథగా యేసును వారు ఎదిరిస్తే అది వేరేగా ఉండేది. వారు చేసిన ప్రతి అవమానం నజరేతు వడ్రంగి అనే వాస్తవాన్ని ఆధారం చేసికొని ఉంది.

## కొర్నేలియస్ టాసిటస్

రోమా సామ్రాజ్యంలో బహు ఖ్యాతిగాంచిన మరొక చరిత్రకారుడు కొర్నేలియస్ టాసిటస్. నీరో కాలంలో (క్రీ.శ. 54-68), రోములో మూడవ భాగం తగులబడి సంగతిని గూర్చిన వర్ణనను రమారమి క్రీ.శ. 110 ప్రాంతంలో అతడు వ్రాశాడు. 64 యొక్క "గొప్ప అగ్ని" నీరోయే కలిగించినట్టు కొందరు రోమీయులు అన్నందున, ఆ నిందను తప్పని రుజువు చేయడానికి అతడు పూనుకున్నాడు. అతని రిపోర్టులో ఒక భాగాన్ని టాసిటస్ వ్రాశాడు,

> గనుక, ఆ పుకారును అణచివేయడానికి, నేరస్థులని బదులుగా నిలిపి, తమ దుర్గుణాలను బట్టి అసహ్యించుకునే ఒక తెగ మనుష్యులను అత్యంత క్రూరత్వపు చర్యలతో శిక్షించాడు, గుమి కూడిన గుంపు వారిని క్రైస్తవులంది. క్రిస్టస్ అనే ఒకనినుండి వారు పేరును పొందారు. తిబెరయ కైసరు చక్రవర్తిగా ఉన్నప్పుడు, పొంతి పిలాతు అనే అధిపతినుండి వచ్చిన తీర్మానాన్నిబట్టి అతడు మరణ శిక్ష విధింపబడ్డాడు; అపాయకరమైన ఆ మూఢ నమ్మకము కొద్దికాలం అదుపులో ఉంచబడినా, అది ఆ అంటుజాడ్యము యొక్క జన్మ స్థానమైన యూదయలో మాత్రమే కాదు, రోములో కూడ భయంకరమైన సంగతులన్నీ సమకూడి తమ స్థానాన్ని సంపాదించుకొనడానికే (అలా జరిగింది).[11]

క్రైస్తవులనబడే వారిచేత విసుగు చెందినవాడైయున్నట్టు టాసిటస్ యొక్క రచనలు కన్పిస్తున్నాయి, కాని పొంతి పిలాతు యొక్క తీర్మానాన్ని బట్టి "క్రిస్టస్" (క్రీస్తు) "మరణ శిక్ష విధింపబడిన విషయంలో అతడు స్థిరంగా ఒప్పింపబడినట్టు యిది స్పష్టం చేస్తుంది."

## సి. ప్లినియస్ సెకండస్

టాసిటస్‌కు సమకాలికుడును, బితూనియకు గవర్నరుగా ఉండిన సి. ప్లినియస్ సెకెండస్ అనే వ్యక్తి మరియొక రోమా రచయిత. అతడు ప్లిని "ది యంగర్"గా గుర్తింప బడ్డాడు – ప్రఖ్యాతిగాంచిన తన అంకుల్‌నుండి వేరు చేయబడడానికి అలా (జరిగింది). తన రాష్ట్రంలో ఉన్న అనేకమంది క్రైస్తవుల విషయంలో ఎట్టి వైఖరిని అనుసరించాలో సలహా కోరుతూ, క్రీ. శ. 112లో ట్రేజన్ చక్రవర్తికి అతడు వ్రాశాడు.

అన్య దేవతల విగ్రహాలయాలు విసర్జింపబడుతూ, క్రీస్తు నామము నిమిత్తం క్రైస్తవులు యిష్టపూర్వకంగా మరణాన్ని అనుభవిస్తూ ఉండగా, యేసును గురించిన కట్టుకథ "అంటువ్యాధి"లా వ్యాపించిందని ప్లిని తలవడం అసాధ్యం. ప్లినీ యొక్క రిమార్క్స్ క్రైస్తవ్యం యొక్క ప్రాబల్యాన్ని సూచిస్తాయి: "ఈ మూఢ నమ్మకమనే అంటుజాడ్యం కేవలం పట్టణాలకు మాత్రమే పరిమితం కాక, పల్లెలకును, మరియు కుగ్రామములకును కూడా వ్యాపించింది."[12]

## సుటోనియస్

టాసిటస్‌కు సమకాలికుడును, తోటి చరిత్రకారుడైన సుటోనియస్ (65–135), క్రీ. శ. 49లో క్లౌదియ చక్రవర్తిచే తీసికొనబడిన కఠిన చర్యను గూర్చి క్రీ.శ. 120లో వ్రాశాడు. "క్రెస్టస్ యొక్క ప్రేరేపణవలన యూదులు ఎడతెగని కలహములు కలిగిస్తుండగా, అతడు వారిని రోమునుండి బహిష్కరించాడు"[13] ("క్రిస్టస్" అని టాసిటస్ ఎవరిని గూర్చి మాట్లాడాడో[14] ఆయననే సుటోనియస్ "క్రెస్టస్" అని పిలిచాడు.[15])

క్లౌదియ పరిపాలనలోని తొమ్మిదవ సంవత్సరంలో ఈ బహిష్కరణ జరిగినట్టు ఒరోసియస్ అనే రచయిత ప్రస్తావించాడు. అంటే, "సిలువ మరణానంతరం పదిహేను యిరవై సంవత్సరాలలోపు"[16] క్రైస్తవ సమాజము రోములో ఉందనే దాని భావమని వెర్నర్ కెల్లర్ సూచించాడు.

అధిక సంఖ్యాకులైన అవిశ్వాసులైన రోములోని యూదులు, క్రైస్తవులైన యూదులను హింసించుతున్నట్టు కన్పిస్తుంది. క్లౌదియకు విసుగు కలిగించేంత బహిరంగంగా అల్లరిని వారు రేపియుంటారు. దానినిబట్టి, యూదుల అంతరంగ కలహముగా భావించిన క్లౌదియ

యూదులందరిని రోము విడిచిపొమ్మని ఆజ్ఞ జారీ చేసినట్టున్నాడు. దుఃఖ పూరితమైన ఆ గుంపులో అకుల, ప్రిస్కిల్ల అనే వారున్నారు. "యూదులందరు రోమా విడిచి వెళ్లిపోవలెనని క్లౌదియ చక్రవర్తి ఆజ్ఞాపించినందున, వారు ఇటలీనుండి క్రొత్తగా వచ్చినవారు" (అపొ. 18:2). వారిని పౌలు కొరింథులో కలిసికొన్నాడు. ప్రభువైన యేసుయొక్క మరణానంతరం రోములో ఉన్న అనేకమంది క్రైస్తవులపై ఈ విషాదకరమైన సంఘటన రిఫ్లెక్ట్ అయ్యింది. "క్రెస్టస్" అనే ఆయన లేకుంటే అట్టి దుర్ఘటన సంభవించి యుండేది కాదు. సుటోనియస్ యొక్క (రిమార్క్) వ్యాఖ్యానం ప్రభువైన యేసుయొక్క చారిత్రతకు సంపూర్ణంగా విరుద్ధ మూలంనుండి యివ్వబడిన రుజువుగా ఉంటుంది.[17]

## ముగింపు

సజీవుడై, సశరీరుడై, మరణించినవాడైన మొదటి శతాబ్దపు నజరేయుడగు యేసుయొక్క తాకిడిని ప్రక్కకు నెట్టివేయ కుదరదు, ఎందుకంటే "ఇది యొక మూలన జరిగిన కార్యము కాదు" (అపొ. 26:26). క్రీస్తును గూర్చిన ఏ విషయంలో ఎదిరించ బూనినా, ఆయన వాస్తవికతను అంగీకరించక తప్పదు. "విషయ పరిజ్ఞానం గలిగిన ఎవడును నెపోలియన్ బోనపార్టే, ఆలివర్ క్రామ్‌వెల్, జూలియస్ సీజర్ లేక నజరేయుడైన యేసు అనే వారి ఉనికిని సందేహించడు." "జూలియస్ జీవించాడు, గాల్ మీద యుద్ధం చేశాడు, రోమన్ సెనెట్‌లో హత్య చేయబడ్డాడు అనే వాస్తవాలు నిజమైన చరిత్రకు సంబంధించినవిగా అందరిచే అంగీకరింపబడతాయి; అయితే అవి ప్రస్తుత కాలానికి అంత సమీపంగా లేవు సరిగదా, యేసు జీవించాడు, యూదయ, గలిలయలో సువార్త ప్రకటించాడు, కల్వరిలో సిలువ వేయబడ్డాడనే వాస్తవాలతో సగంవరకు కూడా అవి ఆమోద ముద్రను పొందలేదు."[18]

" 'క్రీస్తు–మిథ్య' అనే నవీన సిద్ధాంతాలు శాస్త్రీయమైన చరిత్ర కారులచే నిరాకరించ బడ్డాయి"[19] అని ఫ్రెడెరిక్ సి. గ్రాంట్ చెప్పాడు. ఒక ఉపన్యాసము ఈ ప్రతిపాదనను చేసింది:

> సువార్త కథలయొక్క అవసరమైన మూల సూత్రాలను వాస్తవాలుగా అంగీకరించడం కంటే, (యేసు) ఎన్నడు జీవించలేదని, ఆయన జీవితానికి సంబంధించిన వర్ణనలు కల్పనలని ఊహించడం, కష్టతరమై ఉండి చరిత్రకారుల మార్గంలో ఎక్కువ సమస్యలను రేపుతోంది.[20]

" 'క్రీస్తు–మిథ్య' అని కొందరు రచయితలు సరదాగా ఆట ఆడవచ్చును, గాని. చారిత్రక ఆధారమును బట్టి వారు అలా చేయరు"[21] అని ఎఫ్. ఎఫ్. బ్రూస్ అన్నాడు.

"క్రొత్త నిబంధన ఎన్నడు వ్రాయబడక యుండియున్నట్టయితే, (తండ్రులు) పితరులు నిలుపని నిశబ్దాన్ని పాటించి ఉన్నట్టయితే, ఈ వెలుపటి మూలాలనుండి (అంటే, అవిశ్వాసుల యొక్క ప్రతిపాదనలనుండి) క్రైస్తవ్యం యొక్క గొప్ప వాస్తవాలను సేకరించవలసిందిగా మనం బలవంతపెట్టబడి యుండేవారమే."[22] క్రైస్తవ్యం, చరిత్ర ఆధారాలమీద నిలిచింది, భౌగోళికంమీద స్థిరపరచబడింది. కన్‌ఫ్యూషియస్‌వంటి ఛాయా రూపాలకు భిన్నంగా, జూలియస్ సీజర్ ఎంతటి వాస్తవమో ప్రభువైన యేసు కూడా అంతే వాస్తవం. "మనుష్యకుమారుడెవడని నీవు చెప్పుకుంటున్నావ్?" అనే ప్రశ్నతో ఒకడు పెనుగులాడుతుండగా, జవాబు చెప్పడానికి బలమైన ఆధారం అతని దగ్గర ఉంది.

సూచనలు

[1]క్రొత్త నిబంధన రికార్డుల యొక్క నమ్మకత్వాన్ని సవ్వాలు చేసిన కాలం ఉండేది, కాని ఆ కాలం ఎప్పుడో శాశ్వతంగానే గతించిపోయింది (John H. Gerstner, *Reasons for Faith* [New York: Harper & Brothers, 1960], 86). [2]19వ శతాబ్దపు అంతంలో, యేసు ఎన్నడే జీవించలేదనీ, భూమిమీద నరరూపులో ప్రత్యక్షమైన ఒక దేవత యొక్క కథను పెద్దచేసి చెప్పినదేనని, తీక్షణంగా ముందుకు వచ్చిన విమర్శకులను ఎదిరించడానికి, తప్పని వాటిని నెట్టివేయడానికిని క్రైస్తవేతరుల వర్ణనలు కూడా సహాయపడవచ్చు (*Encyclopaedia Britannica,* 1962 ed., s.v. "Jesus Christ," by Jaroslav Jan Pelikan). [3]Josephus *Antiquities* 18.3.3. [4]జోసీఫస్ యొక్క ప్రతిపాదన ఎంతగా క్రీస్తు పక్షంగా ఉందంటే, ఆ భాగము క్రొత్తగా కల్పించి చేర్చిందని చాలా మంది పండితులన్నారు. కొన్ని మాటలు క్రొత్తగా కల్పించి చేర్చినట్టు చేసే నిర్ణయం తక్కువ కఠినమైనదైనా అదే ప్రాబల్యాన్ని కనుపరుస్తుంది (Joseph Klausner, Jesus of Nazareth: His Life, Times, and Teaching, trans. Herbert Danby [New York: Macmillan Co., 1929], 56). జోసీఫస్ రచనల్లో ఆ భాగమంతా ఉంది, ఆ భాగం క్రీ.శ. 324నుండి కోట్ చేయబడుతోంది (ఇసూబియస్‌చే). గ్రాంథిక రుజువులకు సంబంధించి, ఈ భాగంవలె జోసీఫస్ యొక్క ఏ భాగమును అంత తేలికగా నిరాకరించ కుదరదు. సబ్జెక్టివ్ రీజనింగ్ మాత్రమే దాన్ని కొట్టివేయగలదు. యెరూషలేం డేట్ లైన్, ఫిబ్రవరి 13, 1972 క్రింద, *New York Times* News Service పదియవ శతాబ్దపు అరబిక్ చేతిప్రతి జోసీఫస్ రచనకు భిన్నంగా ఉన్నట్టు ఈ విధంగా చెప్పింది: "ఈ కాలంలో యేసు అని పిలువబడే ఒక జ్ఞానియైన మనుష్యుడున్నాడు. అతని ప్రవర్తన మంచిది, సుబుద్ధి గలవాడని అతడు తెలియబడ్డాడు. యూదులలో యింకను అనేక జనముల మధ్యనుండి జనులు ఆయనకు శిష్యులయ్యారు. సిలువ వేయబడి చనిపోయేలా పిలాతు అతనికి శిక్ష విధించాడు. ఆయన మూడవ నాటనే వారికి ప్రత్యక్షుడయ్యాడని, ఆయన సజీవుడయ్యాడని, అలాగే, ప్రవక్తలు ఎవరిని గూర్చి అద్భుతాలను సూచించారో, ఆయన మెస్సీయా అయ్యుండవచ్చు." [5]Josephus *Antiquities* 20.9.1. [6]F. F. Bruce, *The New Testament Documents: Are They Reliable*? (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1954), 102. క్రీస్తు యొక్క చరిత్రాత్మకాన్ని గూర్చిన యూదుల సంపూర్ణ నమ్మికను చూపడానికి బ్రూస్ Klausner, *Jesus of Nazareth,* 18ff., and Maurice Goguel, *Life of Jesus*, 70ff., ను చెప్పాడు. "యేసు లేక క్రీస్తు అనే పేరుగల వ్యక్తి ఒకప్పుడు జీవించాడు" మరియు ఆయన "తిబెరయ పరిపాలన కాలంలో పాలస్తీనాలో సిలువవేయబడ్డాడు" (Maurice Goguel, *Life of Jesus* [New York: Barnes & Noble, 1933; 3d impression, 1958], 70). [7]Thomas Hartwell Horner, *An Introduction to the Critical Study and Knowledge of the Holy Scriptures* (Philadelphia: E. Littell, 1831), 1:197. [8]Ibid. [9]యేసు *Ha-Taluy,* "వ్రేలాడదీయబడిన వాడు," మరియు *Ben Pantera,* "కన్య పుత్రుడు" *Pantera* అనే పదం *parthenos* అనే గ్రీకు పదాన్ని చెరపిన రూపం "కన్య." (Ibid.) [10]*Euangelion,* "సువార్త" అనేది 'Awen-gillayon లేక '*Awen-gillayon*గా మార్చబడింది. (Babylonian Talmud, tractate Shabbath, 116 a, b, quoted in F. F. Bruce, 102.)

[11]Tacitus *Annals* 15.44, quoted in Bruce, 117. [12]C. Plinius Secundus *Epistles of Pliny* 10:97, quoted in J. W. McGarvey, *Evidences of Christianity,* part 3 (Louisville: Guide Printing and Publishing Co., 1891), 12-14. [13]Seutonius *Life of Claudius* 25.4, quoted in Bruce, 118. [14]Tacitus *Annals* 15.44, quoted in Bruce, 117. [15]Horner, 1:200. [16]Werner Keller, *The Bible as History* (New York: William Morrow and Co., 1958), 379. [17]సుటోనియస్ కూడా రోము యొక్క గొప్ప అగ్నిని గూర్చియు, నీరోను గూర్చియు వ్రాశాడు (64–68) క్లౌదియకు వారసుడు, నూతనమైనదియు, దురభ్యాసముతో కూడినదియునైన, మోసయుక్తమైన "మూఢ నమ్మకానికి చెందిన" క్రైస్తవులనే తెగను శిక్షించాడు (*Life of Nero,* 21.2, quoted in Bruce, 118). [18]J. L. Dagg, *The Evidences of Christianity* (Macon, Ga.: J. W. Bruke and Co., 1869), 85, 90. [19]Encyclopedia Americana, s.v. "Jesus Christ" by Frederick C. Grant. [20]H. G. Wells, in N. B. Hardeman, *Dallas Lectures for 1943* (Dallas: Eugene Smith, 1943), 122.

[21]Bruce, 119. [22]Harvey W. Everest, *The Divine Demonstration* (St. Louis: Christian Board of Publication, 1884), 85.